క్లుప్తంగా

'బల్మూరి'ని కలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

కొడకండ్ల: ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీగా కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ను పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిశారు. వెంకట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కోల నరేష్, రాపోలు సాయి, ముక్కెర రోహిత్, అందె హరీష్, బొమ్మగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండకు చెందిన గాదె శ్రీనివాస్(36) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు. శ్రీనివాస్ మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాయకులు కుందూరు అశోక్‌రెడ్డి, సోమయ్య, పరమేష్, రాకేష్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బియ్యం వితరణ



పాలకుర్తి టౌన్: గూడూరులో జ్యోతి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం గురువారం అందజేశారు. అలాగే నర్సింగాపురం తండాలో మృతి చెందిన బాధిత కుటుంబానికి 50 కిలోలు, కడవెండికి చెందిన దుండిగ ఎల్లయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. సభ్యులు అనుముల మహేందర్, కొండపర్తి విష్ణు, బెల్లి దేవేందర్, పూజారి ఉమేష్, డాక్టర్ గుగ్గిళ్ల ప్రేమ్‌కుమార్, మంద సతీష్‌లు పాల్గొన్నారు.

నివాళి



పాలకుర్తి: మండలంలోని శాతపురం గ్రామ పంచాయతీ సమీపంలోని తండాలో గుగులోతు దూలమ్మ(70) మృతి చెందింది. కాగా, గురువారం సీపీఎం జిల్లా నాయకులు రాపర్తి సోమయ్య, చిట్యాల సోమయ్య, మారం సారయ్య సోమ సత్యం గ్రామానికి చేరుకొని దూలమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగు కృష్ణమూర్తి, పులి గణేశ్, టీడీపీ నాయకులు వెంకన్న, ఘణపురం ఎల్లయ్య తదితరులు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఆర్థికసాయం



చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన కొత్తపల్లి రాజమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం బాధిత కుటుంబీకులు కొత్తపల్లి కుమారస్వామి, రాజుకు వివేక్ యూత్ సభ్యులు రూ. 15 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. పుప్పాల రవికుమార్, తాళ్లపల్లి క్రాంతికుమార్, సిద్ధయ్య, రాజు, యాకరాజు, రంజిత్‌కుమార్, నాగవెల్లి రాజు ఉన్నారు.

అభయహస్తంపై కళా ప్రదర్శన

లింగాలఘణపురం: మండలంలోని కొత్తపల్లిలో గురువారం సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన, అభయ హస్తం ఆరు గ్యారంటీలపై కళా రూపాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శంకర్, సంజీవ, గణేష్, సోమన్న, రత్నం, శ్రీనివాసు, కనకరాజు, స్వప్న, చంద్రశేఖర్, రంజాన్, మమత, చామంతి తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



తరిగొప్పుల: అధికారులకు అవగాహన కల్పిస్తున్న కిష్టయ్య



మాట్లాడుతున్న విశాలాక్షి

తరిగొప్పుల: రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఓటరు నమోదుకు మరో అవకాశం కల్పించిందని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కిష్టయ్య సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20,21 తేదీల్లో ఆయా గ్రామాల్లో బూత్ స్థాయి అధికారి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్‌లో ఆమె మాట్లాడుతూ అర్హత గల వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 20, 21వ తేదీల్లో ఆయా గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల పోలింగ్ స్టేషన్లలో లేదా పాఠశాలలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని చెప్పారు.

కేంద్ర బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న బలగాలతో ఏసీపీ దేవేందర్

బచ్చన్నపేట: ప్రజలకు పోలీసులు, కేంద్ర బలగాలు రక్షణగా ఉంటారని, ఎవ్వరి హక్కులకు భంగం కలిగించకూడదని ఏసీపీ దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఏసీపీ నేతృత్వంలో నర్మెట సీఐ సాయిరమణ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలకు ధైర్యం కల్పించేందుకు మళ్లీ పలు చోట్ల కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తామని అన్నారు. డిప్యూటీ కమాండెంట్ టీపీ బాగెల్, అసిస్టెంట్ కమాండెంట్ స్వప్నిల్ పవార్, ఎస్సైలు కంకల సతీష్, నరేష్‌కుమార్, శ్రీకాంత్, రాబిన్‌బాబు, జాట శంకర్‌యాదవ్, ప్రకాష్‌కుమార్ సాహూ, ఖలీల్ అహ్మద్, ఏఆర్ స్పెషల్, బీఎస్ఎఫ్, కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో 2024–25 సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి ప్రవేశానికి, 7 నుంచి 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాల కోసం ఎంట్రన్స్ టెస్ట్ కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రూ 125, ఓసీలకు రూ 200 ఫీజు చెల్లించాలన్నారు. ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తులు స్వీకరణ ఉంటుందన్నారు. 6వ తరగతి ప్రవేశం కోసం ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంట్రన్స్ ఉంటుందని, 7 నుంచి 10 తరగతులకు ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎంట్రన్స్ నిర్వహిస్తామని, వివరాల కోసం 92479 92045 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

23న సర్వసభ్య సమావేశం

కొడకండ్ల: ఈ నెల 23వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పరవస్తు శేషాద్రినాగసూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయం జరిగే ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి



సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

బచ్చన్నపేట: గ్రామాల అభివృద్ధికి అవసరమయ్యే ప్రణాళికలను ప్రజాప్రతినిధులు, అధికారులు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అభివృద్ధి పనులపై సమావేశాలను నిర్వహించారు. పలు సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు కలిసి 2024–25 సంవత్సరానికి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులపై చర్చించి నమోదు చేయించారు. ఈ సంవత్సరం వచ్చే నిధులను తీర్మానించిన అభివృద్ధి పనులకే కేటాయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

లింగాలఘణపురం: మండల కేంద్రంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వృకోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నీలం స్వామి, నాయకులు శేఖర్, తాటిపాముల శంకరయ్య, యాకుబ్‌పాషా, గిరిబాబు పాల్గొన్నారు.

భావి తరాలకు ఎన్టీఆర్ ఆదర్శం

రఘునాథపల్లి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసిన మాజీ సీఎం ఎన్టీ రామారావు భావి తరాలకు ఆదర్శప్రాయులని టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు, నిడిగొండ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొక్క రాంచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కొంగరి నర్సింగరావు, ఎడ్ల మల్లేష్, అడ్డూరి శ్రీనివాస్, ఉమ్మగోని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

పాలకుర్తి: మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకుడు ల్యాబ్ వెంకన్న, గణపురం ఎల్లయ్య, ఉపేందర్, గుగులోత్ రమేష్, రాంరెడ్డి, బయన్న భిక్షపతి, శ్రీను, యాకన్న పాల్గొన్నారు.

జాతీయ విశ్లేషణ యోగ్యతా పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

జనగామ రూరల్: పట్టణంలోని శ్రీఅరబిందో హైస్కూల్ విద్యార్థులు జాతీయ విశ్లేషణ యోగ్యతా పరీక్షలో ప్రతిభకనబరిచి ఉత్తమ ర్యాంక్‌లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 16వ తేదీ ఆన్‌లైన్ జరిగిన పోటీ పరీక్షలో పాఠశాలకు చెందిన ఎస్.సహస్ర 6వ ర్యాంక్, జె.అనీష్ 7వ ర్యాంక్, ఎండీ అజ్మల్ అలీ 11వ ర్యాంక్ సాధించారని తెలిపారు. మొత్తం 4 రాష్ట్రాల విద్యార్థులు రెండు దశల్లో పోటీలో పాల్గొనగా చివరి దశలో 300 మంది చేరుకున్నారు. వారిలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. ర్యాంక్‌లు సాధించిన వారికి కళాశాల విద్యలో ఫీజు రాయితీ లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ హర్షణీయం

హన్మకొండ: ప్రపంచ జ్ఞాని, భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నెలకొల్పి, ఈనెల 19న రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించబోతుండడం హర్షణీయమని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ కొనియాడారు. 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సామాజిక న్యాయ మహా సంకల్పం పేరుతో జాతికి అంకితం చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశానికి విగ్రహం ఆదర్శంగా నిలిచిందని, ఇది చరిత్రకమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఆయన బాటలో అడుగిడుతున్న ఏపీ సీఎం జగన్‌కు దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

'కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి'



మాట్లాడుతున్న రాపర్తి రాజు

జనగామ రూరల్: కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలు విడనాడాలి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశం ఆర్థికంగా దెబ్బతిందని, దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టిందన్నారు. కార్మిక, రైతు వ్యతిరేఖ విధానాలు అమలు చేస్తుందన్నారు. ఉపాధి హమీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో నిధుల కోత పెడుతుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానలు అవలంబిస్తున్న బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చందు, సింగారపు రమేష్, ఉపేందర్, ప్రకాష్,వీ ఎట్యానాయక్, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు



జఫర్‌గఢ్: క్రీడా సామగ్రితో విద్యార్థులు, టీచర్లు

లింగాలఘణపురం: మండలంలోని క్లెం ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు మబ్బు పరశురాములు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. హెచ్ఎం యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరశురాములు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాల మంచి పేరు తీసుకరావాలని కోరారు. తాను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసు రెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మబ్బు కనకయ్య, నాయకులు కరుణాకర్, మహేశ్, క్రాంతికుమార్, అశోక్, నగశ్, నవీన్, అనిల్, చందు పాల్గొన్నారు.

కూనూర్‌లో క్రీడా సామగ్రి..

జఫర్‌గఢ్: కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి మూలగండ్ల అజయ్‌రెడ్డి తన భార్య జ్యోతిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ.10 వేల విలువ చేసే స్పోర్ట్ సామగ్రి గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎండీ పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, రాజేందర్, వేణుగోపాల్, విజయశ్రీ, సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమ, యాదగిరి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం ఘన్‌పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మారపాక రవి, స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.దయాకర్, రజకసంఘం నాయకులు పొన్న బిక్షపతి, ఉపేందర్, పొన్న రవి, రమేష్, సత్యనారాయణ, మధు, రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



లింగాలఘణపురం జట్టుకు నగదుతో పాటు షీల్డ్ అందజేస్తున్న వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం: యువత వ్యవసనాలకు దూరంగా ఉండాలని జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలనేదే తన లక్ష్యమని అన్నారు. అందులో భాగంగా గ్రామగ్రామాన గ్రంథాలయాలు, ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేశానన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రికెట్‌లో ప్రథమ స్థానం పొందిన లింగాలఘణపురం జట్టుకు రూ.15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బండ్లగూడెం జట్టుకు రూ.10వేలతో పాటు షీల్డ్ అంజేశారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం, సర్పంచ్ గణపతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



చిల్పూరు: సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు ఆంజనేయులు, మౌనిక అన్నారు. మండలంలోని కొండాపూర్ పంచాయతీ పరిధిలోని కొండాపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. తండాలో రోడ్ల పై చెత్తా చెదారం, మురుగునీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. హెచ్ఎం వాణిరాణి, సిబ్బంది ప్రియదర్శిని, మౌనిక పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



శిబిరంలో పాల్గొన్న వైద్యులు

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్సై కంకల సతీష్ అన్నారు. గురువారం పోచన్నపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్‌వీఎం ఆస్పత్రి గజ్వేల్ వారి ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎస్సై ప్రారంభించి డాక్టర్లతో కలిసి మాట్లాడారు. శిబిరంలో 300 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ గట్టు మంజుల, ఉప సర్పంచ్ జూల కృష్ణ, ఎంపీటీసీ మామిడి అరుణ, వైద్యులు ప్రణీత్, ప్రీతమ్, లక్ష్మణ్, గణేష్‌రెడ్డి, నాయకులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జాతరను విజయవంతం చేయాలి



చిల్పూరు: పార్టీలకు అతీతంగా జాతరను విజయవంతం చేయాలని చిల్పూరుగుట్ట(మబ్బుగుట్ట) సమ్మక్క–సారలమ్మ జాతర చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని జాతర ప్రాంగణంలో గురువారం వేలం పాటలు, అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈనెల 20వ తేదీన (శనివారం) జాతర ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు వేలం పాటలు నిర్వహించనున్నామని, ఎక్కడివారైనా పాల్గొనవచ్చని అన్నారు. సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, ఉప సర్పంచ్ మహేందర్, సభ్యులు తోట శ్రీనివాస్, గనగోని నవీన్, సాలయ్య, వీరనారాయణ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు

చిల్పూరు: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఐదు మండలాల బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నగరబోయిన శ్రీరాములు, పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ అన్నారు. మండలంలోని నష్కల్‌లో గురువారం కార్యకర్తల సమావేశం పాశం సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోపు పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, మండల అధ్యక్షుడు సురేష్, ఆరోగ్యం, పుల్లయ్య, ప్రభుదాస్, జాను, మణి, రవి, రఘు, స్వప్న ఉన్నారు.

రేపటి నుంచి శ్రీమద్రామాయణ సప్తాహం

హన్మకొండ కల్చరల్: అయోధ్యలో బాలరామమూర్తి ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా వరంగల్ ఏకశిల వైభవ మండలి ఆధ్వర్యంలో శనివారం నుంచి 26వ తేదీ వరకు శ్రీమద్రామాయణ సప్తాహం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీరోజు సాయంత్రం 6గంటలకు హనుమకొండ ఎన్జీవోస్ కాలనీరోడ్డులోని రెడ్డి మ్యారేజ్ హాల్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలతో ప్రవచనం, పారాయణం, భజన, సంకీర్తన మ్యూజిక్ అకాడమీ గురువు ఉమ్మడి లక్ష్మణాచార్య ఆధ్వర్యంలో భక్తి సంగీతం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం డాక్టర్ నందివాడ అనంతలక్ష్మితో సీతారాములు ఆదర్శ దాంపత్యం, 21న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డితో జాతి జీవనంలో రామాయణం, 22న డాక్టర్‌తో మైలవరసు శ్రీనివాసరావుతో భ్రాతృధర్మం – రామాయణం, 23న డాక్టర్ గంద్ర లక్ష్మణరావుతో మానవ సంబంధాలు – రామాయణం, 24న ఆచార్య శ్రీమన్నారాయణమూర్తితో హనుమ ద్వైభవం, 25న అన్నదానం సుబ్రహ్మణ్యంతో మైత్రీ బంధం – రామాయణం, 26న సూర్యనారాయణ మూర్తితో రామపాదం నడచిన మార్గం అనే అంశాలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు జరగనున్నాయని వివరించారు.

కొనసాగుతున్న క్రికెట్ పోటీలు



టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న రైల్వే డీఈఈ అభిషేక్

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే స్టేడియంలో జనరల్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోంది. ఈమేరకు గురువారం మ్యాచ్‌ను రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ డీఈఈ అభిషేక్, రైల్వే చీఫ్ క్రూకంట్రోలర్ సాంబశివుడు టాస్‌వేసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో సీసీసీ లోకోపైలట్ జట్టు – మహబూబాబాద్ ఇంజనీరింగ్ జట్టు తలపడగా సీసీసీ జట్టు, రెండవ మ్యాచ్‌లో ఆపరేటింగ్ ఫ్రెండ్స్ – వరంగల్ కింగ్స్ జట్లు పోటీపడగా ఆపరేటింగ్ ఫ్రెండ్స్ జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వర్, సభ్యులు రఘు, ప్రశాంత్, ఎస్.ప్రవీణ్, ఎం.మహేష్, సునీల్, సుంచు ప్రశాంత్‌కుమార్, ఎం.రవికుమార్, రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు పాల్గొన్నారు.